క్లుప్తంగా

రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఇద్దరు ఎంపిక

బ్రహ్మంగారిమఠం : మండలంలోని పెద్దిరాజుపల్లె ఉన్నత పాఠశాల విద్యార్థులు పవన్‌కళ్యాణ్, ఖాజావలి రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక కావడంపై మంగళవారం హెచ్ఎం రమణారావు, పీడీ వెంకటరమణలు అభినందించారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు రాష్ట్ర క్రీడలకు ఎంపిక కావడంతో పాఠశాలకు మంచి గుర్తింపు వస్తుందన్నారు. విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు.

ఘనంగా మొల్లమాంబ వర్ధంతి


మొల్ల విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సాహితీ పీఠం సభ్యులు

గోపవరం : కవయిత్రి మొల్ల వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మంగళవారం మండల కేంద్రంలోని మొల్లమాంబ మందిరంలో ఆమె విగ్రహానికి మొల్ల సాహితీపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు విద్వాన్ గానుగపెంట హనుమంతరావు సాహిత్య అభిమానుల పీఠం సభ్యులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సభ్యులు గురుమూర్తి, శ్రీనివాసులు, పెంచలయ్య, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

సీవీ రామన్‌కు నివాళి


రామన్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న దృశ్యం

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక ఉపాధ్యాయ సేవా కేంద్రంలో మంగళవారం సర్ సీవీ రామన్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ సీవీ రామన్ తన జీవితాన్ని సైన్స్ సేవకే వినియోగించిన మహనీయుడన్నారు. కాంతి, ధ్వనిపై లోతైన పరిశోధనలు చేశారన్నారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత విజయమోహన్‌రెడ్డి, రచయిత జింకా సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కిసాన్ సమ్మాన్ నిధి పెంపుపై హర్షం

మైదుకూరు : కేంద్ర ప్రభుత్వం రైతులకు అందించే కిసాన్ సమ్మాన్ నిధి సొమ్మును పెంచడం పట్ల మైదుకూరుకు చెందిన బీజేపీ మాజీ జాతీయ కార్యవర్గ సభ్యుడు బీపీ ప్రతాప్‌రెడ్డి మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. సమ్మాన్ నిధిని రూ.6వేల నుంచి రూ.12వేలకు ప్రధాని నరేంద్ర మోదీ పెంచారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. రాజస్థాన్‌లోని హనుమాన్ ఘుడ్‌లో మోదీ ప్రకటించారని, బీజేపీ ఎప్పుడు రైతుల పక్షమే అనేందుకు ఇదే నిదర్శనమని పేర్కొన్నారు. పెంచిన సమ్మాన్ నిధి సొమ్ము పంపిణీ ఈ ఏడాది నుంచే అమలు కావడం మరింత సంతోషకరమన్నారు.

ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

బ్రహ్మంగారిమఠం : పక్కా గృహాలు నిర్మాణంలో ఇంకా పెండింగ్ ఉంటే వాటిని త్వరగా పూర్తి చేయాలని జిల్లా హౌసింగ్ పీడీ కృష్ణయ్య సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం సాయంత్రం బి.మఠంలో నిర్మాణంలో ఉన్న పక్కా గృహాలను పరిశీలించారు. ఈసందర్భంగా అధికారులతో మాట్లాడుతూ పక్కాగృహం పొందిన లబ్ధిదారులు జాప్యం లేకుండా నిర్మాణాలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో డీఈఈ పాండురంగారెడ్డి, ఏఈ జ్యోతి, అసిస్టెంట్ ఏఈలు స్వాతి, అరీఫ్, సిబ్బంది ప్రభాకర్, నాయక్ పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ


దుప్పట్లు పంపంపిణీ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు

ప్రొద్దుటూరు : ఆల్ ఇండియా ట్రూ క్రిస్టియన్ కౌన్సిల్ ప్రొద్దుటూరు మండల కమిటీ ఆధ్వర్యంలో పీడీ సుందర్‌రావు జన్మదినం సందర్భంగా పట్టణంలోని 40 మంది నిరాశ్రయులకు మంగళవారం దుప్పట్లు పంపిణీ చేయడంతోపాటు 70 మందికి భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు చిన్న ఏసోబ్, బాబు, మార్కు, కన్నయ్య, విజయకుమార్, జాకోబ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి శిక్షణ

కడప అగ్రికల్చర్: కడప నగర శివార్లలోని ఊటుకూరు ఏరువాక కేంద్రంలో ఈ నెల 22 నుంచి 28వ తేదీ వరకు చిరుధాన్యాలకు విలువ జోడింపు అనే అంశంపై రైతులకు, యువత, నిరుద్యోగులకు నైపుణ్యత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఏరువాక కేంద్ర సమన్వయ కర్త మురళీకృష్ణ తెలిపారు. రైతులు, యువత, నిరుద్యోగులు హాజరుకావాలని కోరారు.

అక్కచెల్లెమ్మలకు దేవుడు ఇచ్చిన సోదరుడు సీఎం జగన్

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు : అక్క చెల్లెమ్మలకు దేవుడు ఇచ్చిన సోదరుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ సోదరుడిలా ప్రతి ఏడాది అనేక సంక్షేమ పథకాల ద్వారా డబ్బు జమ చేస్తున్నారని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డులో కౌన్సిలర్ ద్వార్శల భారతి అధ్యక్షతన మంగళవారం సాయంత్రం జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ పథకాల ద్వారా నియోజకవర్గానికి ప్రభుత్వం రూ.1314 కోట్లు మంజూరు చేసిందన్నారు. గత 40 ఏళ్లలో చేయని అభివృద్ధిని తమ హయాంలో చేసి చూపిస్తున్నామన్నారు. పాతికేళ్లు ఎమ్మెల్యేగా పనిచేసిన నాయకులు కూడా అభివృద్ధిపై నిర్లక్ష్యం వహించారని, కేవలం సీఎం జగన్ ద్వారానే ఈ అభివృద్ధి సాధ్యమైందని తెలిపారు. సంక్షేమ పథకాలతోపాటు కూరగాయల మార్కెట్ నిర్మాణం, పెన్నానదిపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం, ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం, వైఎస్సార్ ఇంజనీరింగ్ కాలేజిలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, త్వరలో రోడ్లు, పైపులైన్ పనులు చేపడతామన్నారు. రూ.150 కోట్లతో అమృత్ నీటి పథకాన్ని పూర్తి చేశామని వివరించారు. ఓట్ల కోసం ప్రస్తుతం ప్రజల వద్దకు రాలేదని అన్నారు. గడిచిన నాలుగున్నరేళ్లలో అనేక మార్లు వివిధ కార్యక్రమాల ద్వారా ప్రజల మధ్యకు వచ్చానని తెలిపారు. గతంలో కేవలం ఎన్నికల సందర్భంగా మాత్రమే నాయకులు ప్రజల వద్దకు వచ్చేవారన్నారు. అనంతరం సంక్షేమ పథకాల వివరాల బోర్డును ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, హౌస్ బిల్డింగ్ సొసైటీ చైర్మన్ ద్వార్శల భాస్కర్‌రెడ్డి, వార్డు ఇన్‌చార్జి ద్వార్శల గురునాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షులు కామిశెట్టి బాబు, కోనేటి సునంద, ఏసీపీ మునిరత్నం, మూడో వార్డు ఇన్‌చార్జి కృష్ణార్జున రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు మల్లికార్జున ప్రసాద్, కౌన్సిలర్ కమాల్ పాల్గొన్నారు.

రోడ్లు, కాలువల నిర్మాణానికి భూమి పూజ

మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు శ్రీనివాసనగర్‌లో నిర్మించనున్న సిమెంటు రోడ్డు, డ్రైనేజీ కాలువల నిర్మాణానికి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి మంగళవారం భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.30లక్షల వ్యయంతో ఈ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, వార్డు కౌన్సిలర్ సికిలిగిరి ఇర్ఫాన్ బాషా, ఇతర వార్డు కౌన్సిలర్లు జిలాన్, సత్యం, ముదిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, టౌన్ బ్యాంకు చైర్మన్ కుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు కామిశెట్టి బాబు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యుడు టంగుటూరు మారుతిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కులం పూర్తిపేరు రాయించాలి


మాట్లాడుతున్న బండారు సూర్యనారాయణ

ప్రొద్దుటూరు కల్చరల్ : తొగటవీర క్షత్రియులు ఈ నెల 27 నుంచి జరుగబోయే బీసీ కులగణనలో కులం పూర్తి పేరు రాయించాలని తొగటవీర క్షత్రియ సంఘం జిల్లా అధ్యక్షుడు బండారు సూర్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం తొగటవీరక్షత్రియ కల్యాణ మండపంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా రాసుకునే వారు ఇంటికి వచ్చినప్పుడు తొగట, తొగటి అని కాకుండా తొగటవీర క్షత్రియ బీసీ–బీ అని నమోదు చేయించాలన్నారు. కొందరికి ఓసీలోకి వస్తుందనే అభిప్రాయం ఉందని తొగట అని రాయిస్తున్నారని అది సరికాదని, పూర్తికులం పేరు రాయించాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన బీసీ కులగణన సంబంధించి నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో తొగటవీర క్షత్రియగా కులగణనలో కులం పూర్తి పేరు నమోదు చేయించాలని కలెక్టర్‌ను కోరామన్నారు. తొగటవీరక్షత్రియ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు బండారు రఘురామయ్య, జిల్లా గౌరవాధ్యక్షుడు ఉమ్మడిశెట్టి చౌడయ్య, గంజికుంట ఆంజనేయులు, పుల్లగూర రమణ, ఉమ్మడిశెట్టి లక్ష్మీనారాయణ, రుద్రయ్య, గాలి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

డిసెంబర్ 9న జాతీయ లోక్ అదాలత్

మైదుకూరు : మైదుకూరులోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో డిసెంబర్ 9వ తేదీన జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సూచనతో, మండల న్యాయ సేవాధికార సంస్థ ఈ లోక్ అదాలత్‌ను నిర్వహించనుంది. లోక్ అదాలత్‌లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఇరువర్గాల వారి అంగీకారంతో కేసులను పరిష్కరించనున్నారు. మంగళవారం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి షేక్ ఖాజామొయినుద్దీన్ మాట్లాడుతూ డిసెంబర్ 9న జరిగే లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాజీ మార్గంలో కేసులను పరిష్కరించుకోవాలని అన్నారు. దీని వల్ల సమయం వృధా కాదని పేర్కొన్నారు. రాజీ వల్ల కేసులో ఏ ఒక్కరు ఓడిపోరని, ఇరువర్గాలు గెలిచినట్టేనని న్యాయమూర్తి తెలిపారు.

జగన్ మళ్లీ సీఎం కావాలని పాదయాత్ర

ప్రొద్దుటూరు : జగన్ మళ్లీ సీఎం కావాలని ఇడుపులపాయ నుంచి ఇచ్ఛాపురం వరకు పాదయాత్ర చేస్తున్నట్లు రాష్ట్ర ఎస్సీ కమిషన్ మాజీ మెంబర్ కట్టెపోగు బసవరావు తెలిపారు. పాదయాత్ర ప్రొద్దుటూరుకు చేరిన సందర్భంగా మంగళవారం సాయంత్రం ఆయన మాట్లాడుతూ నాలుగు రోజుల క్రితం ఇడుపుల పాయ నుంచి పులివెందుల, కమలాపురం, జమ్మలమడుగు నియోకవర్గాల మీదుగా యాత్ర సాగిందన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తున్న జగన్‌ను మళ్లీ సీఎం చేసుకోవాల్సిన అవసరం రాష్ట్ర ప్రజలపై ఉందని తెలిపారు.

అభ్యసన సామర్థ్యం పెంచుకోవాలి


మాట్లాడుతున్న ఎంఈఓ క్రిష్టఫర్

ప్రొద్దుటూరు కల్చరల్ : పాఠశాలల్లో విద్యార్థులు కనీస అభ్యసన సామర్థ్యాలను సాధించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓలు క్రిష్టఫర్, శోభారాణి పేర్కొన్నారు. స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్‌లో ప్రొద్దుటూరు, రాజుపాళెం మండలాలకు సంబంధించి తెలుగు, ఇంగ్లీషు సబ్జెక్టు టీచర్లకు అభ్యసనాభివృద్ధి శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదవడం, రాయడం నేర్చుకునేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని పేర్కొన్నారు. అనుకున్న లక్ష్యాలు సాధించడానికి ఉపాధ్యాయులు సిద్ధంగా ఉండాలని తెలిపారు. అబ్జర్వర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ 6, 7 తరగతుల విద్యార్థులకు చదవడం, రాయడం గణితంలో కూడికలు, తీసివేతలు, భాగాహారం గుణకారం ప్రతి విద్యార్థి నేర్చుకోవడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కాశీప్రసాద్‌రెడ్డి, గురప్ప, ప్రొద్దుటూరు, రాజుపాళెం మండలాలకు చెందిన సబ్జెక్టు టీచర్లు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న హరికథా కాలక్షేపం

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక శ్రీకృష్ణ గీతాశ్రమంలో ఈ నెల 12 నుంచి దేవాదాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నామా ఎరుకలయ్య (ఏకరసానంద స్వామి), కమలాక్షుమ్మ ఆరాధనా ఉత్సవాలు మంగళవారం ముగిశాయి. వేకువజామున శ్రీకృష్ణునికి పంచామృతాతాభిషేకం చేసి పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. అలాగే ఎరుకలయ్య, కమలాక్షుమ్మ విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం విజయేశ్వరి వృద్ధాశ్రమంలో అన్నప్రసాద వినియోగం చేశారు. రాత్రి హరికథారత్న, స్వర్ణకంకణ గ్రహీత భక్తిప్రచారకులు యడవల్లి రమణయ్య భాగవతార్ ఆధ్వర్యంలో భూ కైలాస్ హరికథా కాలక్షేపం అందరిని ఆకట్టుకుంది. కార్యక్రమంలో దేవాదాయశాఖ ఏసీ శంకర్ బాలాజీ, ఆశ్రమ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

ప్రారంభానికి సిద్ధంగా గ్రామ సచివాలయ భవనాలు


ప్రారంభానికి సిద్ధంగా ఉన్న భవనాలు

చాపాడు : మండల పరిధిలోని మడూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, విలేజ్ క్లినిక్ భవనాలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నట్లు పంచాయతీ రాజ్ ఏఈ ఈశ్వరయ్య తెలిపారు. జగనన్న కాలనీ వద్ద సచివాలయ భవనం రూ.40 లక్షలు, వైఎస్సార్ విలేజ్ క్లినిక్ రూ.20.80లక్షలు, ఆర్‌బీకే రూ.21.80 లక్షలతో నిర్మించినట్లు తెలిపారు. త్వరలోనే ఎమ్మెల్యే రఘురామిరెడ్డి చేతుల మీదుగా నూతన భవనాలను ప్రారంభించనున్నట్లు ఏఈ తెలిపారు. నూతన భవనాలు అందుబాటులోకి రావడం వలన ప్రజలకు సౌకర్యవంతమైన ప్రభుత్వ సేవలు అందుతాయని తెలిపారు.

గ్రామీణ బ్యాంకు సేవలను వినియోగించుకోండి


మాట్లాడుతున్న బ్యాంకు మేనేజర్ శ్రావణ్ కుమార్

దువ్వూరు : మండల కేంద్రంలోని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు సేవలను ప్రజలు వినియోగించుకోవాలని బ్యాంకు మేనేజర్ శ్రావణ్ కుమార్ తెలిపారు. మండలంలోని మాచనపల్లె గ్రామంలో మంగళవారం ఆర్థిక అక్షరాస్యత సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ ఖాతాదారులకు డిపాజిట్లపై అన్ని బ్యాంకుల కంటే ఎక్కువ శాతం వడ్డీ రేట్లను అందిస్తున్నామని, తమ బ్యాంకులో అకౌంట్ కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రధాన మంత్రి జీవన జ్యోతి, సురక్ష భీమా యోజన పథకాలను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది నాగాంజనేయులు, ప్రతాప్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

పోరుమామిళ్ల : మండలంలోని క్రిష్ణంపల్లెలో మంగళవారం పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ. 1890 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ మల్లికార్జునరెడ్డి తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచామన్నారు.

ప్రజల కోసం పనిచేసే నాయకులను గుర్తించండి


కలసపాడు: సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ

కలసపాడు : ప్రజల కోసం పనిచేసే నాయకులను గుర్తించాలని ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ఎగువరామాపురం, చింతలపల్లె గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. మండల నాయకులతో ప్రతి ఇంటికి తిరిగి ఆప్యాయంగా పలుకరిస్తూ సంక్షేమ పథకాల ద్వారా పొందిన లబ్ధిని వివరించారు. అలాగే ప్రజల బాగోగులను ఆరా తీశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని, ప్రజలంతా నిండుమనస్సుతో మరోసారి జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. ఎగువరామాపురం ఎస్సీకాలనీలో సీసీ రోడ్డు, విద్యుత్ స్తంభాల సమస్యను పరిష్కరించాలని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సమస్యను త్వరగా పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు అంకన గురివిరెడ్డి, సూదా రామకృష్ణారెడ్డి, సుదర్శన్, చిత్తా రాజశేఖర్‌రెడ్డి, వావిళ్ళ ప్రభంజన్‌కుమార్, పురుషోత్తంరెడ్డి, సురేష్, టి.బాలుడు, ఈఓపీఆర్‌డీ మురారి, సచివాలయ సిబ్బంది, గృహసారధులు, వలంటీర్లు పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమం, అభివృద్ధి

సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ జగనన్నను సీఎంగా గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని చింతలపల్లెలో ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయ ఆవరణలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించి, వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. మాట ఇచ్చారంటే ఖచ్చితంగా ఎంత కష్టమైనా అమలు చేసే గొప్ప మనస్సు ఉన్న ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు.

జగన్ పాలనలో పేదల జీవితాల్లో వెలుగులు


బద్వేలు అర్బన్: ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి పుస్తకాలను విడుదల చేస్తున్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి

బద్వేలు అర్బన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన పేదల జీవితాల్లో వెలుగులు నింపుతోందని, వారు మరింత అభివృద్ధి చెందాలంటే జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని వెంకటయ్యనగర్ సచివాలయం సంబంధించి పాత మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మంగళవారం ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ లబ్ధిని తెలిపే బోర్డును ప్రదర్శించారు. అనంతరం సచివాలయం ఆవరణలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు అధికారం కోసం ఆచరణకు సాధ్యం కాని హామీలు ఇచ్చి ఆ తర్వాత వాటిని విస్మరించాయని, నేడు మన జగనన్న మాత్రం ఇచ్చిన మాటకు కట్టుబడి చెప్పిన ప్రతి హామీని అమలు చేశారని అన్నారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి గత టీడీపీ ప్రభుత్వానికి, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మధ్య తేడాను గుర్తించాలని అన్నారు. రాబోవు ఎన్నికల్లో వైఎస్ జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు సుందర్‌రామిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ యద్దారెడ్డి, కౌన్సిలర్లు రవితేజ, చెవుల వెంకటేశ్వర్లు, కరీముల్లా, దుద్దుకూరు సత్యం, ఓబుల్‌రెడ్డి, ప్రతాప్‌కుమార్, శివయ్య, రమేష్‌బాబు, మౌలాలి, చెన్నకృష్ణారెడ్డి, కేశవరెడ్డి, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎస్.వెంకటేశ్వర్లు, మున్సిపల్ డీఈ సుమన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బస్సు యాత్ర విజయవంతం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

మైదుకూరు : వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో మైదుకూరులో సోమవారం నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం కావడం పట్ల ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సోదర సోదరీమణులు ద్వారా జననేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, తనకు వారి గుండెల్లో ఎప్పటికీ సమున్నతమైన స్థానం ఉందని మరో సారి నిరూపించారన్నారు. బస్సు యాత్రను ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలతోపాటు వారందరినీ ఎటువంటి తరతమ భేదం, వర్గ విభక్షలేకుండా ముందుకు నడిపించిన ఓసీ సోదరులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. అన్ని వర్గాల వారి హృదయాల్లో తన స్థానం ఎప్పటికీ ఇలాగే ఉండాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.

పాడిరైతులకు అనిమల్ హెల్త్‌కార్డుల పంపిణీ


పాడిరైతులకు పశుదాణాను పంపిణీ చేస్తున్న జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ శారదమ్మ

బి.కోడూరు : ఆంధ్రప్రదేశ్ పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పాడిరైతులకు అనిమల్ హెల్త్‌కార్డులు పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ శారదమ్మ తెలిపారు. మంగళవారం ఆమె మండలంలో పర్యటించి పాడిరైతులకు హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. అనంతరం ప్రభలవీడు పశువైద్యశాలను తనిఖీ చేసి డీఎల్‌డీఏ వారు పంపిణీ చేసిన ఒంగోలు జాతి కోడె దూడలను పరిశీలించి వాటికి దాణా పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జయరామిరెడ్డి, బి.మఠం సహాయ సంచాలకులు డాక్టర్ వెంకటసుబ్బయ్య, ప్రభలవీడు పశువైద్యాధికారి డాక్టర్ లక్ష్మీనరసయ్య, తిరుపతిరెడ్డి, పశుసంవర్ధక సహాయకులు వంశీ, నాగేంద్ర, బాలయ్య, రవి, పాడిరైతులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం


పౌష్టికాహార కిట్లను అందజేస్తున్న దృశ్యం

బద్వేలు అర్బన్ : టీబీ వ్యాధిగ్రస్తులు పౌష్టికాహారం తీసుకోవడంతోపాటు సమయానికి మందులు, తేలికపాటి వ్యాయామం చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని నియోజకవర్గ టి.బి. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్యోత్స్న స్వర్ణలత పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వాసుపత్రి ఆవరణలో ప్రధానమంత్రి టి.బి. ముక్త్‌భారత్ అభియాన్‌లో భాగంగా 42 మంది టి.బి. వ్యాధిగ్రస్తులకు పవర్‌గ్రిడ్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో సమకూర్చిన పౌష్టికాహార కిట్లను అందజేశారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ హిమబిందు, డాక్టర్ రామలక్ష్మి, డాక్టర్ సుబ్బారెడ్డి, క్షయవ్యాధి పర్యవేక్షకులు నరసింహప్రసాద్, సిబ్బంది బ్రహ్మారెడ్డి, భారతమ్మ, వెంగలరావు, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమాభివృద్ధి జరగాలంటే వైఎస్ జగనే రావాలి


పోరుమామిళ్ల: కిట్స్ ఇస్తున్న నాయకులు


కాశినాయన: కోడిగుడ్లపాడులో పార్టీ జెండా ఆవిష్కరణ

పోరుమామిళ్ల : రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే ముఖ్యమంత్రిగా మళ్లీ వైఎస్ జగన్ రావాల్సిందేనని జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ రాజశేఖర్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు చిత్తా రవిప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గానుగపెంట సచివాలయం వద్ద నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో వారు మాట్లాడుతూ చంద్రబాబు అవినీతి పాలనకు చరమగీతం పలికి, అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్ అన్ని వర్గాల వారికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నారన్నారు. లక్షలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చారని గుర్తు చేశారు. కార్యక్రమంలో వలంటీర్లకు కిట్స్, టోపీలు, జెండాలు పంపిణీ చేశారు. సింగల్‌విండో ప్రెసిడెంట్ వెంగల్‌రెడ్డి, సర్పంచ్ వీరభద్రుడు, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ బాలయ్య, ఈఓపీఆర్‌డీ రాజేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగన్‌తోనే సంక్షేమ పాలన

కాశినాయన : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సంక్షేమ పాలన ప్రజలకు అందుతుందని మండల ఉపాధ్యక్షుడు వెంకటసుబ్బయ్యఆచారి అన్నారు. మంగళవారం మండలంలోని కోడిగుడ్లపాడు సచివాలయ ఆవరణలో ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకు, మతాలకు అతీతంగా అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. సచివాలయ పరిధిలో గత నాలుగున్నర ఏళ్లలో రూ.17.50 కోట్లు ప్రజలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా అందాయని తెలిపారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు ప్రభాకర్‌రెడ్డి, వెంకటసుబ్బయ్య, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు శేఖర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, చిన్నగురివిరెడ్డి, వెంకటరెడ్డి, జాకోబ్, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

విప్లవాత్మక పాలన అందిస్తున్న జగనన్న

బద్వేలు అర్బన్ : చరిత్రలో ఎన్నడూ ఎరుగని విప్లవాత్మక పాలన అందిస్తున్న జగనన్నకు ప్రతిఒక్కరు అండగా నిలవాలని జెడ్పీటీసీ వంకెలచిన్నపోలిరెడ్డి పేర్కొన్నారు. ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి కార్యక్రమంలో భాగంగా మంగళవారం పుట్టాయపల్లె పంచాయతీ సచివాలయం ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజలకు చేకూరిన లబ్ధిని తెలిపే బోర్డును ఆవిష్కరించి, పార్టీ జెండా ఎగురవేశారు. అనంతరం సర్పంచ్ కుప్పాల రమణ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మల్లేశ్వర్‌రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి, నాయకులు పెద్ద పోలిరెడ్డి, సర్పంచ్ జయరామిరెడ్డి, స్థానిక నాయకులు పెంచల్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అట్లూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల ముఖ్యమంత్రి అని వైఎస్సార్‌సీపీ రైతు సంఘం మండల అధ్యక్షుడు కె.లక్ష్మిరెడ్డి, మాజీ సర్పంచ్ నాగం లక్ష్మినరసారెడ్డిలు పేర్కొన్నారు. మండల పరిధిలోని కొండూరు సచివాలయ పరిధిలో మంగళవారం ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం స్థానిక ఎంపీడీఓ సుజాతమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించడంతో పాటు లబ్ధిదారుల పట్టికతో ఏర్పాటు చేసిన బోర్డును ఆవిష్కరించారు.

సంక్షేమం, అభివృద్ధి సీఎం జగన్‌తోనే సాధ్యం

దువ్వూరు : సంక్షేమం, అభివృద్ధి సీఎం జగన్‌తోనే సాధ్యమని ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి తెలిపారు. మండలంలోని చల్లబసాయపల్లె సచివాలయంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ నాయకులందరూ గ్రామంలోని ప్రతి ఇంటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ముందుగా సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన వైఎస్సార్‌సీపీ జెండాను ఎంపీపీ ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మండల సచివాలయాల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్‌రెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ చిరాకి బాషా, నాయకులు సంగన హరినాథరెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరణ

ప్రొద్దుటూరు : మండలంలోని గోపవరం గ్రామ పంచాయతీ ఐదో సచివాలయంలో మంగళవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ జెండాను ఎంపీపీ సానబోయిన శేఖర్ యాదవ్ ఎగురవేశారు. సంక్షేమ పథకాల వివరాల బోర్డును ఆవిష్కరించారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా చేకూరిన లబ్ధిని ఎంపీపీ వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ గద్ద మోష, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మార్త ఓబుళరెడ్డి జేసీఎస్ మండల కన్వీనర్ ఓబయ్య యాదవ్, మాజీ సర్పంచ్ దేవీ ప్రసాదరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కొండన్న, వెంకటేష్, మేరి, ఆదినారాయణరెడ్డి, వెంకటరాముడు పాల్గొన్నారు.

గ్రాంట్స్ విడుదల చేయాలి

కలసపాడు : పాఠశాలల గ్రాంట్స్, మెయింటినెన్స్ గ్రాంట్స్‌ను విడుదల చేయాలని ఏపీటీఎఫ్ మండల అధ్యక్షుడు కె.కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మార్సీ భవనం వద్ద ఏపీటీఎఫ్ (257) కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన పీఆర్సీని వెంటనే విడుదల చేయాలని, పాత డీఏను ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరెంటు బిల్లులు, ప్రశ్నాపత్రాల జిరాక్స్‌లకు, పాఠశాలల చిన్న చిన్న రిపేర్లకు ఉపాధ్యాయులే చెల్లిస్తున్నారని, కావున ఈ గ్రాంట్స్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జి.బాలఓబయ్య, బి.ప్రభాకర్, పి.కిరణ్‌కుమార్, ఇ.బాలజోజి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

కడప సెవెన్‌రోడ్స్ : సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని పీడీఎస్ఓ రాయలసీమ కన్వీనర్ కత్తి ఓబులేశు కోరారు. విద్యార్థి, యువజన సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జీపు జాతా, హాస్టల్ నిద్ర కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను మంగళవారం కడపలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు బందెల ఓబులేశు, టీఆర్ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇండ్ల జయరాజు, డీఎస్‌వైఏ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ రియాజ్, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.